క్లుప్తంగా

స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడిగా నాగరాజు



నూతన కమిటీని సన్మానించిన స్వర్ణకారులు

చేర్యాల(సిద్దిపేట): పట్టణ స్వర్ణకారుల సంఘం నూతన అధ్యక్షుడిగా మోటకోడూరు నాగరాజు ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ఎన్నికలో నాగరాజుతో పాటు ప్రధాన కార్యదర్శిగా జిన్నారం రమేశ్, కోశాధికారిగా కాసుల భరత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని పలువురు స్వర్ణకారులు శాలువాలతో సన్మానించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

రైతులకు అండగా సహకార సంఘాలు



మొక్క నాటుతున్న శ్రీనివాస్

సిద్దిపేటఅర్బన్: రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు సహకార సంఘాలు అండగా నిలుస్తున్నాయని మిట్టపల్లి పీఏసీఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని పురస్కరించుకొని మిట్టపల్లిలోని పీఏసీఎస్ కార్యాలయం ఎదుట ఆయన జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పీఏసీఎస్ ద్వారా తక్కువ వడ్డీకే రైతులకు రుణాలు, సబ్సిడీపై ఎరువులను అందిస్తున్నారన్నారు. మాజీ సర్పంచ్ రాములు, పీఏసీఎస్ సీఈఓ ఎల్లయ్య, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఆదర్శంగా నంగునూరు మండలం



సంబరాలు జరుపుకొంటున్న ఐకేపీ సిబ్బంది

నంగునూరు(సిద్దిపేట): డ్రాక్వా గ్రూపు మహిళలకు లక్ష్యానికి మించి రుణాలు ఇప్పించడంతో నంగునూరు మండలానికి జిల్లా స్థాయిలో మొదటి బహుమతి లభించిందని ఏపీఎం మహిపాల్ అన్నారు. ఇందిరా మహిళ శక్తి సంబురాల్లో భాగంగా మంగళవారం నంగునూరులో మహిళలను అభినందించారు. ఏపీఎం మాట్లాడుతూ మహిళలు ఆర్థిక పురోగతి సాధించాలనే ఉద్దేశంతో నంగునూరు మండలానికి రూ.6 కోట్ల రుణాలు ఇప్పించి జిల్లాను అగ్రస్థానంలో నిలిపామన్నారు. కార్యక్రమంలో సీసీలు లింగం, మల్లేశం, సాయిలు, బాలకిషన్, మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

వేగం ముఖ్యం కాదు..



ఆటో డ్రైవర్లతో ఎస్ఐ సౌజన్య

బెజ్జంకి(సిద్దిపేట): వేగం ముఖ్యం కాదు.. ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడం ముఖ్యమని ఎస్ఐ సౌజన్య సూచించారు. బెజ్జంకిలో మంగళవారం ఆటో యూనియన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్‌లకు పలు సూచనలు చేశారు. డ్రైవర్లంతా లైసెన్సులు, ఆర్‌సీ, ఇన్సూరెన్సు తదితర పత్రాలను నిత్యం తమ దగ్గర ఉంచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

పాడిగేదె మృతి



గేదె వద్ద విలపిస్తున్న బాధితురాలు

దుబ్బాకటౌన్: అనుమానాస్పద స్థితిలో పాడిగేదె మృతి చెందింది. పట్టణానికి చెందిన రైతు బాలుగారి మల్లవ్వ రెండు పాడిగేదెలను పెంచుతూ జీవనం సాగిస్తోంది. సోమవారం సాయంత్రం మేతకు కటి ఉంచిన పాడిగేదే అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం చూసి బాధితురాలు బోరున విలపించింది. గేదెవిలువ సుమారు రూ.లక్ష ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంది. ఏదైనా పాము కరిచి గేదె మృతి చెందినట్లు బాధితురాలు అనుమానిస్తుంది.



మృత్యుపాశాలకు అల్లుకున్న నిర్లక్ష్యం

ఇవేవో పదిలంగా అల్లుకున్న పొదులు.. కావాలని పెంచుకున్న పొదలు అనుకుంటే పప్పులో లెగ్గేసినట్టే.. అల్లేసిన ఈ ఆకులు, పొదల నడుమ విద్యుత్ పాశాలు నివురుగప్పిన నిప్పుల్లా దాగి ఉన్నాయి. పొరపాటున ఎవరైనా ముట్టుకున్నా.. దుస్తులు ఆరేసినప్పుడు ఏమాత్రం తగిలినా ప్రమాదాల బారినపడే అవకాశం ఉంది. జిల్లా కేంద్రంలోని శంకర్ నగర్‌లో ఓ విద్యుత్ స్తంభానికి ఇలా ఓ చెట్టు కొమ్మలు, పొదలు అల్లుకున్నాయి. అసలే వర్షాకాలం కావడంతో ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్‌శాఖ అధికారులు వెంటనే వీటిపై దృష్టిపెట్టాలని కోరుతున్నారు.

– స్టాఫ్‌ఫొటోగ్రాఫర్, సిద్దిపేట



‘ఇందిరా మహిళా శక్తి’తో ఆర్థికాభివృద్ధి

జిల్లా వ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి సంబురాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా మంగళవారం అధికారులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలపై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు.



సిద్దిపేటరూరల్: కార్యక్రమానికి హాజరైన అధికారులు, మహిళా సంఘాల అధ్యక్షులు, వీఓలు

సిద్దిపేటరూరల్/ములుగు(గజ్వేల్)/చేర్యాల(సిద్దిపేట)/దౌల్తాబాద్(దుబ్బాక)/కొండపాక(గజ్వేల్)/తొగుట(దుబ్బాక): మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన ఇందిరా మహిళా శక్తి పథకాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు డీఆర్‌డీఓ సుధీర్ సూచించారు. మంగళవారం ఐకేపీ కార్యాలయంలో మహిళా సంఘాల అధ్యక్షులు, వీఓలతో ఇందిరామహిళా శక్తి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐబీడీపీఎం ప్రకాశ్, ఏపీఎం విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ములుగులోని మహిళా సమాఖ్య కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ జయదేవ్ ఆర్య పాల్గొని మహిళల ఆర్థికాభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి పథకం దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం అంద జేసే వడ్డీలేని రుణాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం యాదగిరి తదితరులు పాల్గొన్నారు. చేర్యాలలోని శ్రీనిధి మండల సమాఖ్య కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీఓ మహబూబ్ అలీ, మండల సమాఖ్య ప్రతినిధులు, సభ్యులు, సీసీలు పాల్గొన్నారు. దౌల్తాబాద్‌లో వివిధ గ్రామ సంఘాల అధ్యక్షులు వీఓఏ మాట్లాడారు. ఏపీఎం యాదగిరి తదితరులు పాల్గొన్నారు. కొండపాకలో తహసీల్దార్ ఎర్రోళ్ల శ్యామ్ మాట్లాడారు. ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఏపీఎం మగ్దుమ్ అలీ, సీసీలు శ్రీనివాస్, యాకూబ్, లింగం, అశోక్, జ్యోతి, కవిత, సుమలత, సుల్తానా, వీఓఏలు కిష్టయ్య, రాములు, మహాలక్ష్మి, అనిత, రమేశ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు. తొగుటలో ఏపీఎం శ్రీనివాస్, సమాఖ్య అధ్యక్షురాలు మానస, ఓబీలు, సీసీలు, బీఓఏలు, సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

సజీవంగా నిలిచిన నేత వైఎస్ఆర్



గజ్వేల్‌రూరల్: ప్రజ్ఞాపూర్‌లోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద కాంగ్రెస్ నేతల నివాళి

మహానేత, దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమాలు మంగళవారం జిల్లా వ్యాప్తంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీతో పాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొని వైఎస్ఆర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచిపోయిన మహానేత వైయస్ఆర్ అని పలువురు నాయకులు కొనియాడారు.



చేర్యాల(సిద్దిపేట): వైఎస్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న శ్రీకాంత్, ఆగంరెడ్డి తదితరులు



దుబ్బాకలో వైఎస్ఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు



హుస్నాబాద్: నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు



నంగునూరు(సిద్దిపేట): మగ్దుంపూర్‌లో..

లబ్ధిదారులకు ఇబ్బందులు కలిగించొద్దు

డీఎస్ఓ తనూజ



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న డీఎస్ఓ తనూజ

దుబ్బాక: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని డీఎస్ఓ తనూజ సూచించారు. మంగళవారం దుబ్బాక మండలం రామక్కపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు సొంతింటి కలను నిజంచేసేందుకే ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కరశర్మ, ఎంపీఓ నరేందర్‌రెడ్డి, సెక్రటరీ రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు. అరతంకం రామక్కపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నిర్వాహకులతో మాట్లాడి నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.

ఘనంగా సీత్లా భవాని పండుగ



అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తున్న మహిళలు

అక్కన్నపేట(హుస్నాబాద్): గిరిజనులు ప్రతియేటా పెద్దపుశాల కార్తెలో నిర్వహించుకునే సీత్లా భవాని పండుగను అక్కన్నపేట మండలం మైసమ్మవాగు తండా గ్రామ పరిధిలోని బండమీదితండాలో గిరిజనులు భక్తి శ్రద్ధలతో మంగళవారం ఘనంగా నిర్వహించారు. గిరిజనుల తమ సంప్రదాయ దుస్తుల్లో నెత్తిన బోనాలతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా తండా పొలిమేరలో ఏర్పాటు చేసిన సీత్లా భవాని విగ్రహాల వద్దకు తరలివెళ్లారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తమ ఆచారం ప్రకారం పొలిమేరలో కోళ్లు, మేకలను బలిఇచ్చి వాటిపై నుంచి పశువులను దాటించారు. అలాగే ప్రజలు, పశుపక్ష్యాదులు ఆరోగ్యంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, వర్షాలు కురవాలని పాటలుపాడి, నృత్యాలు చేశారు. తండావాసులు అంగోతు రాజు నాయక్, అజ్మీర శ్రీనివాస్, అంగోతు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లతో లోవోల్టేజీ సమస్యకు చెక్



ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభిస్తున్న సీఈ బాలస్వామి

మద్దూరు(హుస్నాబాద్): విద్యుత్ లోవోల్టేజీ సమస్యను అధిగమించేందుకు విద్యుత్ స్టేషన్‌లలో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌పీడీసీఎల్) రూరల్ జోన్ సీఈ బాలస్వామి అన్నారు. మద్దూరు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో 3.15ఎంవీఏ, బైరాన్‌పల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో 5ఎంవీఏ సామర్థ్యాలు గల ట్రాన్స్‌ఫార్మర్లను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు ఎస్‌పీడీసీఎల్ ప్రయత్నిస్తుందన్నారు. ఇకపై లోవోల్టేజీ సమస్య ఉందని, పలు సబ్‌స్టేషన్‌లలో మరిన్ని ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట ఎస్ఈఈ చంద్రమోహన్, హుస్నాబాద్ డీఈ కృష్ణయ్య, డీఈ పాండరీ, చేర్యాల ఏడీఈ వెంకట్ గౌడ్, మద్దూరు, దూళ్మిట్ట ఏఈ కూడల్లి రాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి

సిద్దిపేటరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతోందని, అలాగే వారు అన్ని రకాలుగా అభివృద్ధి చెందేందుకు అవకాశం కలిగేలా బోధిస్తున్నామని డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నారాయణరావుపేట మండల పరిధిలోని జక్కాపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన తల్లితండ్రుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే అన్ని పాఠశాలల్లో స్కావెంజర్లకు శిక్షణ ఇచ్చామని, 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాల పెంపు కోసం ఖాన్ అకాడమీతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని చెప్పారు. దీనివల్ల త్వరలో డిజిటల్ దకంటెంట్‌తో కూడిన బోధన ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రతీ రోజు విద్యార్థులను పాఠశాలకు పంపించేలా తల్లిదండ్రులు చూడాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం షౌకత్‌అలీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యతోనే విలువ: ఎంఈఓ సత్తయ్య



మాట్లాడుతున్న ఎంఈఓ సత్తయ్య

కొండపాక(గజ్వేల్): విద్యతోనే విలువ పెరుగుతుందని మండల విద్యాధికారి బచ్చలి సత్తయ్య అన్నారు. కుకునూరుపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల తల్లిదండ్రులు సమావేశాలకు హాజరై పిల్లల విద్యాభ్యాసం గురించి తెలుసుకోవాలన్నారు. ఇలా చేయడం వల్ల ఉపాధ్యాయుల పనితీరులో కూడా మార్పువచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. సమావేశానికి హాజరైన తల్లిదండ్రుల్లో లక్కీడ్రాలో గెలుపొందిన వారికి హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో బహుమతులు అందజేశారు. పాఠశాలలో సుమారు 60 మంది విద్యార్థులు చేరడంపై హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులను అభినందించారు. ఉపాధ్యాయులు రాంచంద్రం, స్వరూపరాణి, శంకరయ్య, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

సూపరింటెండెంట్ బదిలీ

సిద్దిపేటకమాన్: జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శాంతి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో మహబూబ్‌నగర్ మెడికల్ కళాశాల గైనకాలజీ విభాగంలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఎస్.సంగీత పదోన్నతిపై రానున్నారు. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. అలాగే ఇక్కడ గైనకాలజీ విభాగంలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ జి.మహాలక్ష్మి కుత్బుల్లాపూర్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పదోన్నతి కల్పించారు.

ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

మిరుదొడ్డి(దుబ్బాక): విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి సైన్స్ ఫెయిర్‌లు ఎంతో దోహదం చేస్తాయని మోడల్ స్కూల్, కళాశాల ప్రిన్సిపాల్ డా.అర్చన ప్రియదర్శిని అన్నారు. స్కూల్‌లో అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ దేశంలోని 23 రాష్ట్రాల్లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ నిర్వహించడం శుభ పరిణామన్నారు. ఫౌండేషన్ సభ్యురాలు సరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ అర్చన

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..



హుస్నాబాద్: మినీ స్టేడియంలో.. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్

వన మహోత్సవంలో భాగంగా మంగళవారం జిల్లా వ్యాప్తంగా అధికారులు మొక్కలు నాటారు. మొక్కలతోనే పర్యావరణాన్ని కాపాడగలమని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కోరారు.



దుబ్బాక: రామక్కపేట పీహెచ్‌సీలో మొక్క నాటుతున్న డీఎస్ఓ తనూజ



బెజ్జంకి సహకార సంఘం ఆవరణలో ప్యాక్స్ చైర్మన్ శరత్‌రావు



అక్కన్నపేట(హుస్నాబాద్): గౌరవెల్లిలో ప్రాజెక్టు కట్ట సమీపంలో..



మిరుదొడ్డిలో మొక్కలను నాటుతున్న అధికారులు